

రుద్రంగి: సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీటీసీ, సెస్ డైరెక్టర్, నాయకులు




కోనరావుపేట: చల్మెడ లక్ష్మీ నరసింహారావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన తిరుపతిగౌడ్, నేతలు



వేములవాడ రూరల్ : నాంపెల్లిలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహారావు సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# ఊపందుకున్న బీఆర్ఎస్ ప్రచారం

- **మ్యానిఫెస్టో వివరిస్తూ ఇంటింటా ప్రచారం**
- **ఓట్లు అభ్యర్థిస్తున్న నేతలు**



వేములవాడ: బీఆర్ఎస్ వేములవాడ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు మద్దతు తెలుపుతున్న భీమారం మండలం మన్నెగూడెంకాపు సంఘం నాయకులు

వేములవాడ రూరల్, అక్టోబర్ 29 : వేములవాడ రూరల్ మండలం నాగయ్యపల్లి, అచ్చన్నపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రిగా మూడోసారి కేసీఆర్ గెలువడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. వేములవాడ ఎమ్మెల్యేగా చల్మెడ లక్ష్మీనర్సింహారావును భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేస్తూ ఇంటింటా ప్రచారం చేశారు. ప్రతి ఇంటికి పెన్షన్, రైతుబంధు పథకాలు చేరాయన్నారు. రైతు ప్రభుత్వంగా కేసీఆర్ ప్రభుత్వం పనిచేస్తుందని పేర్కొ న్నారు. అనంతరం కారు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఏశ తిరుపతి, సుమన్, బీఆర్ఎస్ నాయకులు నరేశ్, నాగరాజు, దేవ రాజు, పర్శరాములు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

**• చల్మెడను భారీ మెజార్టీతో గెలిపించండి**

రుద్రంగి, అక్టోబర్ 29: గ్రామంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహారావును భారీ మెజార్టీతో గెలిపించాలని జడ్పీటీసీ గట్ల మీనయ్య, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాంలు ఓటర్లను కోరారు. ఆదివారం మండల కేంద్రంలో నాయకులతో కలిసి జడ్పీటీసీ, సెస్ డైరెక్టర్ సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం(నేడు) మండల కేంద్రంలో నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహారావు గడపగడపకు వెళ్లి ప్రచారం నిర్వహించి సంక్షేమ ఫథకాలు, అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగం మహేశ్, దయ్యాల కమలాకర్, చెప్యాల గణేశ్, మాడిశెట్టి ఆనందం, బండారి నర్సయ్య, దయ్యాల నారాయణ, సింగారపు బాబులతో పాటు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

• కోనరావుపేట, అక్టోబర్ 29: మండలంలోని కొలనూర్, ధర్మారం, మల్కపేట గ్రామాలతో పాటు పలు గ్రామాల్లో వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుకు మద్దతుగా ప్రచారం ఊపందుకుంది. సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోను ప్రతి ఇంటింటా వివరిస్తూ, కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటును అభ్యర్థించారు. ఇక్కడ ఎంపీపీ చంద్రయ్యగౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ సంకినేని రామ్మోహన్‌రావు, అగ్రహారం ఆలయ మెంబర్ తాళ్లపల్లి సతీశ్‌గౌడ్, నేతలు పవన్ గౌడ్, ఆరె మహేందర్, ఉత్తేమ్ శ్రీనివాస్, గంగుల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

**• చల్మెడను అసెంబ్లీకి పంపుదాం**

చందుర్తి, అక్టోబర్ 29: వేములవాడ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చెల్మెడలక్ష్మీనరసింహారావు ను అసెంబ్లీకి పంపుదామని బీఆర్ఎస్ మండల యువజన విభాగం అధ్యక్షుడు భూక్య గబ్బర్ సింగ్ ఓటర్లను కోరారు. ఆదివారం మండలంలోని దేవుని తండా గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సంక్షేమం అభివృద్ధి రెండు కల్లుగా ప్రభుత్వం పెద్దపీట వేసిందని అని తెలిపారు. మారుమూల తండాలను గ్రామపంచాయతీలుగా గుర్తించి అభివృద్ధికి నిధులు కేటాయించిన విషయం మరువవద్దని సూచించారు. ఇంటింటి ప్రచారంలో భారీ స్థాయిలో ప్రజలు హాజరై చెల్మెడకు దన్నుగా నిలిచారు. ఇక్కడ సర్పంచ్ శేరిలాల్, మాజీ సర్పంచ్ శత్రులాల్, వార్డు సభ్యుడు భూక్య రాజు నాయక్, నాయకులు భూక్య గోపాల్ ,పుల్ సింగ్, గన్యా నాయక్, రాజు నాయకులు ఉన్నారు.

### చల్మెడ సమక్షంలో గూలాబీ గూటికి..

కోనరావుపేట, అక్టోబర్29: నిజామాబాద్ గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నేత తాళ్లపల్లి తిరుపతి గౌడ్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు సమక్షంలో ఆదివారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా చల్మెడ గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. ఇక్కడ పార్టీ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, మండల కో ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ రషీద్, నేతలు దుర్గం మహేశ్, తాళ్లపల్లి శ్రీకాంత్‌గౌడ్ ఉన్నారు.

### కేసిఆర్‌తోనే తెలంగాణ రాష్ట్రాభివృద్ధి

మేడిపల్లి, అక్టోబర్ 29 : కేసీఆర్‌తోనే తెలంగాణ రాష్ట్రాభివృద్ధి జరుగుతున్నదని జడ్పీ ఉపాధ్యక్షుడు వొద్దినేని హరిచరణ్‌రావు అన్నారు. మండల కేంద్రంతోపాటు కాచారం, వెంకట్రావుపేట గ్రామాల్లో ఆదివారం వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుకు మద్దతుగా ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని ఎన్నికల ప్రచారం చేపట్టారు. బీఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు వంగ వెంకటేశం, వైస్ ఎంపీపీ దొంతి శ్రీనివాస్, సర్పంచ్ చిట్యాల సురేశ్, ఉప సర్పంచ్ చెన్నమనేని సాయికృష్ణ, ఎంపీటీసీ మకిలి దాస్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఉదగిరి రమ్య, ఆదిరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొప్పెర లింగారెడ్డి, రైతు బంధు సమితి జిల్లా కార్యవర్గ సభ్యుడు కాటిపెల్లి శ్రీపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు క్యాతం సత్తిరెడ్డి, నాయకులు సుధవేని భూమేశ్‌గౌడ్, అంగడి ఆనంద్‌కుమార్, బంగారు దీపక్, కొప్పెర జలంధర్‌రెడ్డి, అంకం విజయసాగర్, రావు శ్రీనివాస్‌రావు, దేశవేని కృష్ణ, సూరకంటి రవి, చీటి వెంకటేశ్వర్‌రావు, చిట్యాల నరేశ్ పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌కు మద్దతుగా తీర్మానం

కథలాపూర్, అక్టోబర్ 29: బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఆకర్షితులై దూలూర్ గ్రామానికి చెందిన నాలుగు కుల సంఘాలు ఆదివారం మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి ఆధ్వర్యంలో ఏకగ్రీవ తీర్మానం చేశారు. గ్రామానికి చెందిన యాదవ, ముదాం మున్నురుకాపు, ముదిరాజ్, విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు బీఆర్ఎస్‌కు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం చేశారు. అందరూ కలిసి కట్టుగా కారు గుర్తుకే ఓట్లు వేస్తామని ప్రకటించారు. చల్మెడను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని, మూడోసారి కేసీఆర్ సీఎం కావాలన్నదే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ నాగం భూమయ్య, ఏఎంసీ చైర్‌పర్సన్ గుండారపు సౌజన్య, గంగాధర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గడీల గంగాప్రసాద్, నాయకులు వర్ధినేని నాగేశ్వర్‌రావు, ఎంపీటీసీ నక్క లక్ష్మి, నాగరాజు, మేడిపెల్లి రాజారెడ్డి, మిర్యాల వెంకటేశ్వర్‌రావు, జూపాక మహేశ్, నల్ల గంగాధర్, ఎండీ ఇర్ఫాన్, పడాల భూమేశ్, గడ్డం అరుణ్, కోడిపెల్లి రాములు, ముదాం శివరాం, పాలెపు హరి, ఒలవేణి గంగాధర్, కొమురయ్య, మల్లయ్య, స్వామి, నరేందర్, నవీన్, జలపతి, నరేశ్, వివేక్, చిన్నఅంజయ్య తదితరులు పాల్గొన్నారు.

### మా మద్దతు చల్మెడకే..

- **ఏకగ్రీవ తీర్మానం చేసిన మన్నెగూడెం మున్నూరుకాపు సంఘం సభ్యులు**
- **వేములవాడలో చల్మెడను కలిసిన నాయకులు**

వేములవాడ, అక్టోబర్ 29: బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను కొనసాగించేందుకు కులసంఘాలు పెద్ద ఎత్తున ముందుకువస్తూ మద్దతు తెలుపుతున్నాయి. ఆదివారం భీమారం మండలం మన్నెగూడెం గ్రామానికి చెందిన మున్నూరుకాపు సంఘం నాయకులు తమ సంపూర్ణ మద్దతు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుకే ఉంటుందని ఏకగ్రీవ తీర్మానం చేశారు. బీఆర్ఎస్ సీనియర్ నేత తన్నీరు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పట్టణంలోని చల్మెడ నివాసంలో ఏర్పాటు చేసి న కార్యక్రమంలో తీర్మానం చేసి, మద్దతు తెలిపారు. కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు పురాణపు రమేశ్, ఉపాధ్యక్షుడు మామిడి వెంకటి, కోశాధికారి పురాణపు నరేశ్, మైదాసు రాజేశం, మామిడి తిరుమల్, వెంకట్, శంకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



కోనరావుపేట: ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ యువజన విభాగం నేతలు

మేడిపల్లి, అక్టోబర్ 29 : భీమారం మండలం మన్నెగూడెం గ్రామానికి చెందిన మున్నూరు కాపు సంఘ సభ్యులు ఆదివారం వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావుకు సంపూర్ణ మద్దతు తెలుపుతూ తీర్మానం చేశారు. ఈ మేరకు లక్ష్మీనర్సింహారావును మర్యాదపూర్వకంగా కలిసి తాము పూర్తి మద్దతు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకుడు తన్నీరు శ్రీనివాస్‌రావు, మున్నూరు కాపు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



మేడిపల్లి : కాచారంలో కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొప్పెర లింగారెడ్డి



కథలాపూర్: బీఆర్ఎస్‌కు మద్దతుగా తీర్మానం చేస్తున్న యాదవ సంఘం సభ్యులు, పాల్గొన్న లోక బాపురెడ్డి